# జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా

**చిత్రం: సితార (1984)**

**పాడినవారు:** S P బాలు, S జానకి

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అ హ హ హ హ..

జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా

కిలకిల నగవుల వలపులు చిలికిన ఓ మైనా.. మైనా

మిలమిల మెరిసిన తార.. మిన్నులవిడిన సితార..

మిలమిల మెరిసిన తార.. మిన్నులవిడిన సితార..

మధువుల పెదవుల మమతలు విరిసిన ఓ మైనా.. ఓ మైనా

కలలను పెంచకు కలతలు దాచకు ఏమైనా.. ఓ మైనా!!

జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా

కిలకిల నగవుల వలపులు చిలికిన ఓ మైనా.. మైనా!!

**చరణం 1:**

అడగనులే చిరునామా ఓ మైనా.. ఓ మైనా

చిరునవ్వే పుట్టిల్లు నీకైనా నాకైనా..

తారలకే సిగపువ్వు.. తారాడే సిరిమువ్వ..

తారలకే సిగపువ్వ.. తారాడే సిరిమువ్వ..

హరివిల్లు రంగుల్లో అందాలే..
చిలికిన చిలకవు, ఉలకవు పలకవు, ఓ మైనా.. ఏమైనా!!

జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా!!

## చరణం 2:

ఉరుములలో అలికిడిలా వినిపించే ఈ మైనా..
మెరుపులలో నిలకడగా కనిపించే ఈ మైనా..
ఎండలకే అల్లాడే వెన్నెల్లో క్రీనీడ..
ఎండలకే అల్లాడే వెన్నెల్లో క్రీనీడ..

వినువీధి వీణంలో రాగంలా..
ఆశల ముంగిట ఊహలముగ్గులు నిలిపేనా ఈ మైనా!!

జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా
తొలకరి వయసుల మిణుగురు సొగసులదీమైనా.. మైనా..
మిలమిల మెరిసిన తార.. మిన్ను లవిడిన సితార..
గుడికే చేరని దీపం.. పడమటి సంధ్యారాగం..

మధువుల పెదవుల మమతలు విరిసిన ఓ మైనా.. ఓ మైనా
చుక్కలు అందక దిక్కుల దాగిన నేనేలే ఆ మైనా!!

జిలిబిలి పలుకుల చిలిపిగ పలికిన ఓ మైనా.. మైనా
తొలకరి వయసుల మిణుగురు సొగసులదీమైనా.. మైనా!!